ఇబ్రహీంపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కడియంను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

రఘునాథపల్లి, నవంబర్ 19 : స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుతోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ దొరగొల్ల ఐలమ్మ (యాదగిరి) క్లస్టర్ ఇన్‌చార్జి మారుజోడు రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని కోమల్ల, ఇబ్రహీంపూర్‌లో ఆదివారం పలువురు బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. అదే విధంగా కాంచనపల్లి, ఖిలాషాపురం గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో గ్రామ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పదేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కొత్తగా మ్యానిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకూ వెళ్లి ఓటర్లకు వివరిస్తూ కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో గన్నోజ్ మధు, ఎంపీటీసీ శాగ నాగరాజు, దామెర వెంకన్న, మహేందర్, ప్రేమ్, శ్రీకాంత్, ఉప్పల్లయ్య, అశోక్, మల్లేశ్, దేవయ్య, రాజ్ కుమార్, బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

వేలేరు, నవంబర్ 19 : మండల కేంద్రానికి చెందిన జోగు లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం వారి కుటుంబసభ్యులను కుడా మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్ బిల్లా యాదగిరి పరామర్శించారు. లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆనంతరం వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని సాయంగా అందజేశారు. కొత్తకొండ ఆలయ డైరెక్టర్ మఠం శ్రీశైలం, కరుణాకర్, బీఆర్ఎస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, నాయకులు శంకర్, పెరుమయ్య, శ్రీనివాస్, రాకేశ్, రాజయ్య, సునీల్, పైడయ్య, రాజయ్య పాల్గొన్నారు.

ముఖ్యనాథ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య

ధర్మసాగర్, నవంబర్ 19 : మండలంలోని ముప్పారంలో ముఖ్యనాథ స్వామి విగ్రహ ప్రతి ష్ఠాపన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజయ్య హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా, వేద పండితులు బ్రహ్మ శ్రీ జగదీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన చేశారు. మహాయజ్ఞానానికి సహకరించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర, పర్వతనేని వాణి శ్రీధర్, టీఎస్ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ పిన్నింటి మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కొన్నె రవీందర్ రెడ్డి, దారపు రాములు, నారాయణ, పల్లె రమేశ్, రవీందర్, నర్సింహస్వామి, సురేశ్ కుమార్, మాజీ ఎంపీటీసీ మేకల విజయ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నాడు కరువు.. నేడు ఆదెరువు

- స్వరాష్ట్రంలో బీడు భూములు సస్యశ్యామలం
- సీఎం కేసీఆర్ చేయూతతో అభివృద్ధి వేగవంతం
- దేవాదుల జలాలతో పచ్చగా మారిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం
- పండుగలా మారిన వ్యవసాయం
- పెరిగిన ఉపాధి అవకాశాలతో నిలిచిన వలసలు

ధర్మసాగర్‌లోని మిషన్ భగీరథ వాటర్ శుద్ధి ప్లాంట్

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 19 : ఒకప్పుడు కరువుకు నిలయమైన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం స్వరాష్ట్రంలో సస్యశ్యామలంగా మారింది. సమైక్య పాలనలో సాగు, తాగునీరందక ఇబ్బందిపడిన ప్రజలకు నేడు గోదావరి జలాలు అందుతున్నాయి. నాడు కరెంట్ కోతలతో పంటలకు నీరందించలేక, మోటర్లు కాలిపోయి అప్పుల్లో కూరుకుపోయిన రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. బతుకుదెరువు కోసం పొట్టచేత పట్టుకుని భీవండి, సూరత్, హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లేవారు. గ్రామాల్లో బీడుభూములు, తాళాలు వేసి ఉన్న ఇండ్లు కనిపించేవి. తాగు నీటి కోసం మహిళలు కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాల్సిన దుస్థితి ఉండేది. ప్రజాప్రతినిధులు గ్రామాల్లోకి వస్తే ప్రజలు నిలదీయడంతో పాటు ఆందోళన చేసే పరిస్థితి నెలకొనేది. ఈ నేపథ్యంలో ఉద్యమ నేత, సీఎం కేసీఆర్ పోరాట ఫలితంగా స్వరాష్ట్రం సాకారం కావడంతో సాగునీటి ప్రాజెక్టులతో పాటు వాగులపై చెక్‌డ్యాముల నిర్మాణం జరిగింది. ఫలితంగా గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపుతుండడంతో మండు వేసవిలోనూ సమృద్ధిగా జలాలుంటున్నాయి. 'మిషన్ కాకతీయ'లో చెరువులను పునరుద్ధరించడంతో నీటి నిల్వ పెరిగింది. 'మిషన్ భగీరథ' ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందుతున్నది. వ్యవసాయానికి నిరంతరం నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తుండడంతో పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. దీంతో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ రూపురేఖలు మారిపోయాయి. పట్టణాలకు వలస వెళ్లిన రైతులు, కూలీలు స్వస్థలాలకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారు.

సాగు నీటి కాల్వ

6 రిజర్వాయర్లతో పెరిగిన సాగువిస్తీర్ణం..

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా 6 రిజర్వాయర్లను నిర్మించారు. వీటి ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరందుతూ విస్తీర్ణం పెరిగింది. స్టేషన్ ఘన్‌పూర్‌లో 1.5 టీఎంసీ సామర్థ్యంగల రిజర్వాయర్ నిర్మించడంతో 28,800 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతున్నది. గండి రామారం రిజర్వాయర్ 0.4 టీఎంసీల సామర్థ్యంతో

స్టేషన్ ఘన్‌పూర్‌లో 133/11సబ్ స్టేషన్

నిర్మించారు. కుడి కాలువ కింద 5,600 ఎకరాలు, ఎడమ కాలువ ద్వారా 4000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతున్నది. రూ. 29 కోట్లతో కుడి కాలువ పనులు కొనసాగుతున్నాయి. లింగాలఘనపురం మండలం నవాబ్‌పేట రిజర్వాయర్ 0.5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. దీనిద్వారా 53,400 ఎకరాలకు, అశ్వరావుపల్లి రిజర్వాయర్ 0.74 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించడంతో 43,000 ఎకరాలకు సాగునీరందుతున్నది. ధర్మసాగర్ మండల కేంద్రంలో 1.5 టీఎంసీలతో రిజర్వాయర్ నిర్మించడంతో లక్షా 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. ఉప్పుగల్లు రిజర్వాయర్ 0.5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. ఇక్కడి నుంచి జఫర్‌గఢ్ చెరువుకు కాల్వ ద్వారా నీరందించేందుకు పనులు చేపట్టారు. ఇది పూర్తయితే 42 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. చిల్పూర్, ధర్మసాగర్ మండలాల్లోని ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు రిజర్వాయర్లపై లిఫ్టుల ఏర్పాటుకు రూ.105 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

ప్రతి రోజూ 3.5 కోట్ల లీటర్ల తాగునీరు

మిషన్ భగీరథ పథకం ద్వారా ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి ఇంటింటికీ శుద్ధిచేసిన తాగునీరు అందిస్తున్నారు. చిల్పూరు మండలంలో మూడు, రఘునాథపల్లి మండలంలో నాలుగు, లింగాలఘన్‌పూర్ మండలంలో ఒక ఓహెచ్‌బీఆర్ఎస్ ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో 68 లక్షల 47 వేల లీటర్ల శుద్ధిచేసిన నీటిని మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్నారు. చిల్పూరు మండలంలో 44 లక్షల 26 వేలు, రఘునాథపల్లి మండలంలో 62 లక్షల 3 వేలు, లింగాలఘనపురం మండలంలో 44 లక్షల 72 వేలు, జఫర్‌గఢ్ మండలంలో 40 లక్షల 75 వేలు, ధర్మసాగర్ మండలంలో 40 లక్షల 75 వేలు, వేలేరు మండలంలో 23 లక్షల లీటర్ల శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా స్టేషన్ ఘన్‌పూర్ స్వరాష్ట్రంలో బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించడంతోపాటు వారికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో మహాత్మాజ్యోతిరావు పూలే, మైనార్టీ, కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల, బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఎంతో మంది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నది. మరోవైపు జిల్లాల పునర్విభజన అనంతరం స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పడింది. అనంతరం ఫైర్ స్టేషన్, మినీ స్టేడియం ఏర్పాటు చేశారు. డివిజన్ కేంద్రానికి వంద పడకల దవాఖాన, కోర్టు మంజూరయ్యాయి. ఎన్నికల అనంతరం వీటి నిర్మాణం చేపట్టనున్నారు. మరోవైపు స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్లు గ్రామాలను కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు కానుంది. ఇందుకోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించగా ఎన్నికలు రావడంతో కార్యరూపం దాల్చలేదు. చిల్పూర్‌లోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించింది. స్వరాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతుండడంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ప్రగతిబాటలో పయనిస్తున్నది.

కడియంకు ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల మద్దతు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 19 : రాజకీయంలో అపార అనుభవంతో పాటు ప్రజలకు సేవ చేయాలని కోరిక, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేసే కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) నాయకులు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్, టీడీపీ తండాలను, గిరిజనులను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కానీ, తెలంగాణ సాధించాక కేసీఆర్ తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించారన్నారు. కోట్లు ఖర్చు పెట్టి తండాల్లో సీసీ రోడ్లు, కరెంటు, తాగునీరు అందించారన్నారు. 'మాతం డాల్లో మా రాజ్యం' ఉండాలని కోరగా, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి తండాలో మౌలిక వసతులు కల్పించి గిరిజన సమాజాన్ని గుర్తించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని ఆయన అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి, వాటికి రైతుబంధు అందించి గిరిజన జీవితాల్లో వెలుగు నింపుతున్నారని, హైదరాబాద్ నడిబొడ్డున భవనం ఏర్పాటు చేసి తమ ఆత్మగౌరవాన్ని చాటారని ఇలాంటి వ్యక్తి కేసీఆర్ తమ ఆత్మబంధువు అని, ఎప్పుడూ కేసీఆర్‌కు రుణపడి ఉంటుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించేలా ప్రతి ఇంటికీ ప్రచారం నిర్వహిస్తామన్నారు. నేడు మండలంలోని శివారెడ్డిపల్లిలో నిర్వహించే కేసీఆర్ బహిరంగ సభకు ప్రతి గిరిజనుడు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఫూల్‌సింగ్ నాయక్, శ్రవణ్‌నాయక్, రమేశ్ నాయక్, బాలాజీ నాయక్, క్రాంతినాయక్, శంకర్‌నాయక్, సూర్యానాయక్, వెంకన్ననాయక్, రామూనాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వాసునాయక్

పెద్దపెండ్యాలలో కడియం కావ్య ఇంటింటా ప్రచారం

ఇంటింటా ప్రచారం చేస్తున్న డాక్టర్ కడియం కావ్య

ధర్మసాగర్, నవంబర్ 19 : మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో ఆదివారం కడియం కావ్య స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కోసం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని, కడియం శ్రీహరి గెలిస్తే నియోజకవర్గంలో చేపట్టే పనులను వివరించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సర్పంచ్ ఆకారపు అన్నమ్మ, మాజీ సర్పంచ్ తొట ప్రవంతి, మాజీ ఎంపీటీసీ తొట నాగరాజు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, మహిళాలు పాల్గొన్నారు.